ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ
కార్పొరేట్ కార్యాలయం :: విజయవాడ

నుండి
చీఫ్ జనరల్ మేనేజర్/ ఆర్ఏసి ,
ఎ.పి.సి.పి.డి.సి.ఎల్
విజయవాడ – 520 008

వరకు
శ్రీ మేడసాని విజయ భాస్కర్,
అధ్యక్షులు,
భారతీయ కిసాన్ సంఘ్,
రి. నెం. 95/2019
ఉయ్యూరు జమీందార్ వీధి,
రాజ్-యువరాజ్ థియేటర్ ప్రక్కన, గాంధీ నగర్,
విజయవాడ -520003

**<u>లేఖ సంఖ్య: సి.జి.యమ్./ఆర్ఏసి/ సి.పి.డి.సి.ఎల్ / విజయవాడ/F. 76/డి. నెం. 349 /24, ది.17-01-24</u>**

**అయ్యా!**

**విషయం:-** ఎ.పి.సి.పి.డి.సి.ఎల్- ఆర్.ఏ.సి.- ఆర్థిక సం. **2024-25**నకు ప్రతిపాదించబడిన టారిఫ్ ప్రతిపాదనలకు మీ అభ్యంతరాలు/ సలహాలకు ఎ.పి.సి.పి.డి.సి.ఎల్ సమాధానములు – పొందుపరచుట

**సూచిక:-** ఆర్థిక సం.2024-25నకు ప్రతిపాదించబడిన టారిఫ్ ప్రతిపాదనలకు తమ అభ్యంతరాలు/ సలహాలు

***

ఆర్థిక సం. 2024-25 నకు ప్రతిపాదించబడిన టారిఫ్ ప్రతిపాదనలకు తమ అభ్యంతరాలు మరియు సలహాలు అందినవి ధన్యవాదములు. సమాధానము ఈ క్రింద వివరించడమైనది.

**<u>అభ్యంతరములు మరియు సమాధానములు</u> :**

1) గత ప్రభుత్వం ట్రాన్స్ఫార్మర్లను ఉచితముగా ఇచ్చింది.
2) ఈ ప్రభుత్వం కూడా ట్రాన్స్ఫార్మర్లను ఉచితముగా ఇవ్వాలి.
3) లేఅవుట్లు వేసినప్పుడు రోడ్లు వేసి మురుగు కాలువల ఎడ్జ్ మీద స్తంభాలు వచ్చేటట్లు పర్మిషన్ ఇవ్వాలి.
4) లేఅవుట్ లో కామన్ సైట్, మురుగు దొడ్లు ఏర్పాటు చేసినప్పుడే పర్మిషన్ ఇవ్వాలి.
5) మీకు జతపరచుచున్న కాపీలకు సమాధానం చెప్పగలరు.

**సమాధానము: పైన తెలిపిన అభ్యంతరాలు ఎఆర్ఆర్ ప్రతిపాదనలకు సంబందించినవి కావు. పైన తెలిపిన అభ్యంతరాలపై ఫిర్యాదును సరైన రూపములో సవివరంగా మీకు దగ్గర లోని SE/operation లేదా DE/Operation కి సమర్పించనచో పరిశీలించి తగు చర్య తీసుకోబడునని అభ్యంతరదారునికి తెలియజేయుచున్నాము**

గౌరవ కమిషన్ వారు ఆ. సం, 2024-25 యొక్క ఎ. ఆర్. ఆర్ ప్రతిపాదనలపై బహిరంగ విచారణ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎ.పి.ఇ.పి.డి.సి.ఎల్., విశాఖపట్టణం నుండి తేది. 29.01.2024, 30.04.2024 మరియు 31.01.2024 వరకు 10.30 AM నుండి 1.00 PM వరకు మరియు 2.00 PM నుండి 4.30 PM వరకు జరుగుతాయి. జిల్లా కేంద్రాలలో లోని సూపరింటెండింగ్ ఇంజనీర్ /ఆపరేషన్ మరియు ఇతర ఎగ్జిక్యూటివ్/డివిజనల్ ఇంజనీర్ /ఆపరేషన్ కార్యాలయములో ఈ వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం కలుగజేయబడినది. కావున మీరు పైన తెలిపిన తేదీలలో ఏదేని పైన తెలిపిన కార్యాలయములనందు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని మీయొక్క సలహాలు/ అభ్యంతరములను తెలుపగలరు

తమ విధేయులు

చీఫ్ జనరల్ మేనేజర్/ఆర్ఏసి
ఎ.పి.సి.పి.డి.సి.ఎల్, విజయవాడ

గౌరవ సెక్రటరీ / ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రెగ్యులేటరీ కమీషన్ / హైదరాబాదు వారికి నకలు సమర్పించడమైనది.